Tit-Bits of Animal Life.

V ௨௨. No. ௨ April 1924


KZm 211, N01TE
N24·22,2
197958

1124

Vol. XXII] April, 1924 [No. 2

Society for the Prevention of Cruelty to Animals, Madras

ENGLISH & TELUGU.

# TIT-BITS OF ANIMAL LIFE

జంతు స్వగ్మూన సారము.

*Copies can be had on application to the Honorary Secretary, S.P.C.A., Vepery, Madras.*

Annual Subscription, Half a Rupee, payable in advance.



EDITED BY
RAI SAHEB G. VENKATARANGA RAO, M.A.,
*Member of the S.P.C.A.*

చెన్నపురి జీ. హిం. ని. సంఘము మెంబరైన
రాయ్‌సాహేబు జి. వెం[illegible]ంగరావు, ఎం.ఏ., గారివలన రచియింపబడియె.

A QUARTERLY JOURNAL—Vol. XXII. No. 2

**1924**

APRIL—ఏప్రిల్ నెల

## CONTENTS

*English.*


| | PAGE |
|---|---|
| Man And His Dog ... ... ... | 11 |
| President Harding's Tribute to Dogs. | 12 |
| Madras S.P.C.A. ... ... ... | 13 |
| The Animal Show ... ... ... | 14 |
| Opening of a Cattle-Shed ... ... | " |
| All-India Cow Conference ... ... | 15 |


## విషయసూచిక

తెనుగు.


| | పుటలు |
|---|---|
| జంతుహింస ... ... ... | 15 |
| చెన్నపట్టణము జీవహింసా నివారణ సంఘము (S. P. C. A.) యొక్క సాంవత్సరిక జనసమావేశము ... ... ... | 17 |
| తిరిచినాపల్లిలోని యొక క్రొత్త పశువులశాల ... | 19 |

# TIT-BITS OF ANIMAL LIFE.

A QUARTERLY ADVOCATE OF HUMANITY FOR SCHOOLS AND FAMILIES.

# జంతు వర్తమాన సారము.

పాఠశాలలోను ఇండ్లలోను పఠనీయమగు మూడు నెలల కొకసారి ప్రచురింపబడు

జీవకారుణ్య విషయముల పత్రిక.

సంపుటము XXII.] APRIL 1924-సంII ఏప్రిల్ నెల. [సంచిక 2.

## Man And His Dog

### HOW ANIMALS WERE FIRST TAMED

In an article contributed to a series prepared by the British Science Guild, Professor J. Arthur Thomson, Regius Professor of Natural History, Aberdeen University, discusses the domestication of animals, a subject concerning which he ranks as one of the greatest living experts. Every lover of animals will delight in the description of the sentimental links between man and beast, and will find of fascinating interest the suggestions of the great scientist concerning the why and wherefore of the taming of animals accomplished by our ancestors.

When we think of domesticated dogs, cattle, sheep, goats, reindeer, camels, Llamas, horses, donkeys, pigs, and rabbits, we are at once struck, he writes, by the fact that they are all *gregarious* mammals. In their wild state, they had the instincts of the herd, which include kin-sympathy, self-subordination, and the capacity for team-work. It was easier for them than for individualistic animals to enter into friendly and confident relations with man, who came to be in their eyes a super-leader of the herd.

The dog in process of domestication yielded to its hereditary bias to be obedient and to play the game, and we cannot suppose that it puzzled over the fact that its leader belonged to a different species, that he was *Homo saplens* and not *Cunis pallipes*. Man did not master the dog ; it was rather that the dog found in man a new master.

It is an interesting fact that when a number of sheep-dogs get out of hand and take to consorting together, the long latent wolfishness may, in man's absence, assert itself, and some night there is a terrible havoc amongst a flock of sheep. In some cases, no doubt, an individual dog may also show a reversionary mutiny. But our main point is simply that the gregarious instincts of the ancestors of the domestic dogs made their alliance with man easier. We are not forgetting the domestication of the cat, which certainly does not spring from a gregarious stock, but that is another story. Everyone will allow that the cat is unique. It walks alone, reserved, self-sufficient, and condescending.

Another impression that we get in thinking over domesticated mammals, including the cat this time, is that most of them are very playful in their youth. What pictures of gambols, frolics, games, and playfulness generally, rise in the mind when we think of puppies, kittens, lambs, kids, calves, and foals. Now, playfulness has a manifold significance, and one thing it indicates is plasticity, an elbow room for experiment, a chance for new departures. Undoubtedly, if one were going to try to domesticate a new mammal, one would select a playful species.

### THE CHARM OF PLAYFULNESS

But there is another interest in the playfulness of most of the young mammals in which man found the materials for domestication, namely, that it is uncommonly attractive. There is a fascinating charm in the play of kittens and puppies, lambs and kids, and we cannot be surprised if this was one of the motives that led our ancestors to experiments in domestication. No doubt they often saw and envied the

the best essayists in the Prize Essay competition, warmly congratulated the officers of the Society on the excellent work they had done during the last year. He felt the keenest interest in the society. He had been a great lover of animals himself. They ought to teach their children to be kind to animals and, by doing so, they could create a better state of things in regard to animals for future generations.

The Hon. Mr. Justice C. E. Odgers, President of the Madras S. P. C. A., in proposing a vote of thanks to H. E. the Governor, regretted that His Excellency would not be here next year. He also thanked the various ladies and gentlemen who were good enough to come to the meeting and address those present.

## The Animal Show

The Madras S.P.C.A. held its annual Animal Show on the Island on Saturday, the 2nd February 1924. The attendance was large and the exhibits in the various clases were distinctly above the average of the last few years. The arrangements in general were also satisfactory, thanks to Mr. M. A. Tirunarayanachari, the Honorary Secretary, and Mr. N. C. Rangaswamy Iyengar, the Superintendent.

There were about twelve classes of exhibits. The cow-calves in the class 'Best cared for calf under six months old, property of milkman' were looking well nourished. The class of milch cows exhibited was also good, as also the draft bullocks. Among the prize-winners were a few draft bullocks belonging to the Corporation of Madras and the Carnatic Mills. The jutka ponies on view were decidedly of a better class than formerly. Dog lovers in Madras must have been gratified at the class of dogs that had been brought together at the Show. There were also Soldiers' dogs on view. A special feature of this year's Show was the Dhobie Donkeys that were exhibited.

Of the other classes of exhibits mention must be made of children's pets other than dogs, monkeys and caged birds. In this class there had been exhibited a cage of white micé. The cage looked like a doll's house with a couple of rotary wheels on the ground floor and these whenever set in motion by the mice sounded a series of tiny bells suspended above.

## Opening of a Cattle-Shed

On the 14th January, Mr. P. MacQueen, Collector of Trichinopoly, performed at the invitation of the S.P.C.A. Branch, Trichinopoly, the interesting ceremony of opening a cattle-shed. The cattle-shed, the gift of Mr. Cunniah, Proprietor of the Krishna Vinodha Sabha of Madras, was built at a cost of Rs. 900 near the entrance to the Main Guard Gate and it was formally opened this morning in the presence of a large gathering, including Honorary Magistrates and Municipal Councillors of the place, with the Indian band in attendance for music.

In requesting Mr. MacQueen to formally open the cattle-shed and hand it over to the Municipal Chairman, Mr. F. G. Natesa Iyer, Mr. Ramaswami Iyengar gave a short history of the S.P.C.A., since it was started in 1909. He said there was some appropriatness in the Collector being asked to perform the opening ceremony, after a long time since it was established.

The Collector made a short speech in the course of which he eulogised the charitable instinct of Mr. Cunniah Naidu, who, though he was not a resident of the place and had no prominent interest in it, was still moved by the suffering of the animals, to provide shelter for them against sun and rain. To the hackney drivers present at the meeting, he commended that kindness to animals is the best policy in the long run, as 'Honesty is the best policy.' He told them that by taking proper care of their animals, they would have more from them than if they neglected them.

In conclusion, he requested Mr. F. G. Natesa Iyer, Chairman of the Municipality, to take over the cattle-shed and maintain it in proper conditions.

Mr. Natesa Iyer, in accepting the charge, gave a free translation of Mr. MacQueen's speech in Tamil and observed that the day chosen for the formal opening was an auspicious one, as it was a day when cattle were specially fed and taken care of by the whole population, being Sankaranthi Day.



## All India Cow Conference

The following resolutions were unanimously passed at the sixth Session of the All India Cow Conference held at Calcutta on the 2nd March, 1924:—

(1) Resolved that this meeting views with deep concern the indiscriminate slaughter of nearly 10 millions of useful cattle every year which is causing a serious diminution of cattle in this country, and respectfully calls upon all Provincial Governments to regulate the slaughter of cattle in slaughter houses as has been done in the Central Provinces Government.

(2) Resolved that in consideration of the fact that want of pasture lands has caused the deterioration and depletion of cows and a consequent scarcity in the supply of milk and milk products, this Conference recommends:—

That the Government will be pleased to take immediate steps by legislation or otherwise to provide adequate pasture grounds for every town and village from the Provincial Revenues or from the funds of the local authorities.

### OUR ANCIENT STUD BULLS

(3) Resolved that in view of the gradual deterioration in the milk producing capacity of Indian cattle due to bad breeding, chiefly caused by the lack of good and sufficient breeding bulls and the diversion of Brahmini bulls for purpose other than breeding, this Conference suggests:—

(*a*) that the Government will be pleased to counteract the evil effect of the *res nullus* judgment regarding Brahmini bulls by requisite legislation and (*b*) that the Government will be pleased to authorise all Municipalities and other local authorities to keep an adequate number of good healthy bulls for breeding purposes in every town and village within the easy reach of the people.

(4) Resolved that this Conference recommends that measures be adopted to prevent the death of cattle from diseases by providing more Veterinary Hospitals and for the provision of institutions for the training of "go-vaids" and also for the compilation and circulation of pamphlets on the prevention and treatment of bovine diseases.

### జంతుహింస.

లోకమున హింసావిధ దూష్యము. అందును జంతుహింస యన్నివిధముల నింద నీయము. 'ఊరివారి బిడ్డను నగరివారు కొట్టిన నగరివారి బిడ్డను నారాయణుఁడే కొట్టును' అనునట్లు నోరులేని యా జంతువుల మనము హింసించిన దేవుఁడు మనల హింసింప సిద్ధముగనే యుండును.

ఈ విషయమెఱుఁగని కొందఱు మూఢులు అదియొక విలాసమని యెంచి దారినిపోవు పశువులను గొట్టుచున్నారు. 'పిల్లికి చెలగాట ఎలుకకు ప్రాణసంకటము' అనునట్లు తమకు వేడుకయేగాని వానికి బాధాకరమనుట గుర్తెఱుఁగజాలకున్నారు. మఱికొందఱు . గుఱ్ఱపు బండ్లనుగాని, యెద్దుబండ్లనుగాని తోలునపుడు బాడుగల మూలమున తమకు జీవనము నిచ్చునట్టి ఆ జంతువులపై కనికరములేక వానిని కొట్టుటయేకాక, అట్టి సంపాదనకు హేతువగు నా జంతువుపై నెనరులేక వాని కాహారాదులు సరిగా నిడక సంపాదించినదంతయును తమ వ్యయమునకే యుపయోగించుకొనియెదరు. అంతటితో పోవక కేవల ద్రవ్యాపేక్షచే అవి మోయజాలు బరువునకన్నను అధికముగా బరువువేసి వానిచే లాగించెదరు. తమ మనోభిప్రాయమును ప్రకటించుటకు తెలియని ఆ జంతువులపై ఇట్టి భారమును వేయునట్టి ఈ క్రూరులను అవి మోయుటకన్న వానిని వీరే మోయుట సరియగును గదా!

పట్టణములలో [illegible]నమ్మువారు తమ [illegible]వుల పాలను [illegible] దూడలకుగూడ [illegible]

[illegible stamp]

ప్రాప్తముగా పేరి అమ్ముకొని సుఖముగ కాలక్షేపము చేయుచుందురు. ఆ దూడలు పాలు లేక నవసి నవసి చచ్చుచున్నవి. అట్లు చచ్చినను లక్ష్యముచేయక వాని చర్మములను గడ్డిచే నించి తల్లుల ముందుపెట్టి మరల పాలు పితికికొనుచు బ్రదుకుచుందురు. ఇదియును గాక తమ జీవనమున కాధారమగు పశువులకు సరియగు నాహారమునుగూడ పెట్టక బాధపెట్టుచుందురు. ఈలాటివారు 'అబ్బిగాండు పోయిన నా పంచయు నాదియే' అనునట్లు బిడ్డలు చచ్చినచో ఆ వంతు పాలుగూడ మిగులును గాన శిశువులను జంపుకొని యా పాలను ఇతర శిశువులకచ్చి జీవింప నెంచునట్టి నీచాతినీచకార్యములను చేయుటకుగూడ వెనుదీయరేమో?

పై నీచులు కుగ్రామవాసులగు కాపులకన్నను హీనులనుటలో సంశయము లేదు. పల్లెటూరివారికి దూడల విలువ తెలిసియుండును. వారు వేయి రూపాయలు పెట్టి పదియావులను కొనినచో వానికిపెట్టు నాహారాదులకును, వానిని కొనుటకు వ్యయపడిన వేయి రూపాయల వడ్డీకని చెల్లుగా వాని పాలు, పెరుగు, నేయి, వెన్నయు తామనుభవించుచు ఇతరుల కమ్ముకొనుచును, వాని యెరువును పొలముల కుపయోగపఱచుకొనుచు నుందురు. ఇంక నా యావులు పదింటికి కలిగిన పదిదూడలను పెంచి పెద్దచేసి పదియేంబదులు అయిదువందల కమ్ముకొని ప్రాప్తలాభము ననుభవింతురు. ఇట్లు రెండు పర్యాయములు దూడలను అమ్ముకొనినచో వారు ఆవులను కొనుటకుగా పెట్టిన అసలు వారికి చేయి చిక్కును. అదిమొదలు ఆ యావులకు గలుగు దూడలును ఆ యావులును తమకు పై [illegible]నగుచున్నది. అర్థశాస్త్రమునకు సంబంధించిన యీ విషయము నెఱిగిన యీ పట్టణవాసుల నాగరికత వలని ప్రయోజనమేమి? 'చదివినవానికన్నను చాకలవాడు మేలు' అను సామెతను సార్థకపఱచెదరు.

మఱియును కొందఱు బాలురు దారిని బోవు పిల్లులను, కుక్కలను రాలచేకొట్టి హింస యొనర్చుచుందురు. ఈ జన్మమున మనము వానిని కొట్టినచో మఱుజన్మమున నవి మనల కొట్టుననుట బాలురగుటచే వారు గుర్తెఱుంగకున్నను వారి సంరక్షకులు సహితము తమ బాలురుచేయు నీ కార్యములను వేడుకతో చూచుచుందురు కాని వలదని వారింపరు. ఇంతకన్నను తెలివితేమి వేఱొక్కటికలదా?

ఇంకను మానవజన్మమెత్తినవారికెల్లను జీవకారుణ్యము ముఖ్యముగ నుండవలయును. పూర్వము వాల్మీకిముని స్నానమునకు వచ్చినవాఁడు క్రౌంచపక్షులలో నొక్కదానిని ఒక బోయవాఁడు చంపనందునకు మిక్కిలి వ్యసనమును చెందెను. ఇట్టి దయార్ద్రహృదయుఁడు కాఁబట్టియే రామాయణమంతటి గొప్ప గ్రంథమును వ్రాయుటకు సమర్థుఁడయ్యెను. అట్లె శిబిచక్రవర్తియు పావురమును రక్షించుటకై డేగకు తన శరీరమాంసమును కోసియిచ్చె. ఇట్టి కారుణ్యమునుమగదా! బుద్ధుఁడును ఒకప్పుడు బిందుసారుఁడు యజ్ఞముకొఱకు మేక నొక్కదానిని చంప ప్రయత్నించుచుండ దానిని విడిపించెను. ఇంతకన్నను భూతదయ వేఱొక్కటి కలదా? దిలీపుఁడును సింహముచే చిక్కఁబానున్న నందినీ ధేనువును సంరక్షించుటకై తన శరీరమునియ ప్రయత్నించెను.

ఇట్టి పరమదయాస్వరూపులగు మహాత్ములు జనించిన యీ పవిత్రమగు భారతదేశమునందు ఈ కాలమున ఇట్టి పాపకార్యములు



జరుగుట శోచనీయము. భూతదయ ప్రధానమని శాస్త్రములు ఘోషించుచున్నను వానిని వినకుండుటయేకాక వారు వారు ఓపినకొలఁది జీవహింస యొనర్చుట తఱచుగ కలుగుచున్నది. ఇట్టి యకార్యములను తామాచరించినచో భగవంతుఁడు తత్ఫలముల ననుభవింపజేయక పోఁడనుట యెఱుఁగకున్నారు. ఇందునకు నిదర్శనముగ నొక్క యితిహాసము గలదు. ఎట్లన?

“పూర్వమొక బోయవాఁడు తన యిరువురు కొడుకులతోఁగూడి జలపక్షులను పట్టియమ్ముకొనతలఁచి ఒక పర్వతముపై నెక్కెను. దానియందొక్క లోయలో నా పక్షులుండినవి కాని వీరందు దిగ వీలులేకుండెను. అంత తండ్రి యొక త్రాడును ఆ కొండయందలి యొక వృక్షమునకు గట్టెను. దాని మూలమున నా ముర్వురును లోయలో దిగి తమకు కావలయునన్ని పిట్టలను పట్టుకొని ఆ త్రాటి మూలముననే యెక్కి వచ్చుచుండిరి.

అట్లు వచ్చునపుడు చిన్నవాఁడు ముందును ఆనల వాని యన్నయును కడను తండ్రియును ఇట్లా త్రాటిని పట్టుకొని పైకెక్కి వచ్చుచుండిరి. ఆ త్రాడు కొండయొక్క వాడియైన భాగమున నొరయుటచే పురులువీడి తునిసిపడుటకు సిద్ధముగనుండెను. ఇట్టి స్థితిని జూచిన చిన్నవాఁడు తండ్రిని జూచి 'ఈ త్రాడు తెగుటకు సిద్ధముగ నున్నది. మనము పైకిచేరువఱకును నిలుచునట్లు తోఁచదు. ఇంక నేమిచేయుదుము' అన నంత తండ్రి ఆ త్రాటిని క్రింది వైపున కోసినయెడల తామిరువురును క్రిందపడి చనిపోవుదుమనియును, దానిమూలమున బరువు తగ్గుటచే ఆ బాలుఁడు సుఖముగ పైకెక్కి తల్లిని పోషించవచ్చుననియు చెప్పెను. బాలుఁడు మొట్టమొదట నీ విషయ మంగీకరింపలేదుకాని మార్గాంతరము లేనందున నడకట్లేచేసి యా యాపదతప్పి బైటపడెను.”

చూడుఁడు ఈ బోయవానిని. వీఁడెంతయో యుత్సాహమున తన కొడుకులను బిలుచుకొని, పక్షులనుపట్టి హింసింపదలఁచి వచ్చెను. తుదకేమయ్యెను? కావున నితరుల హింసించువారు తామును హింసించబడుదురు. ఇతరులు జంతుహింస యాచరించుచుండగ చూచుచుండినచో అట్టివారుగూడ పాపముల పాలగుచుండ నిఁక తామే జంతుహింస చేసినవారేగతి పట్టుదురోయనుట చదువరులే యెఱుంగుదురుగాక.

## చెన్నపట్టణము జీవహింసా నివారణ సంఘము (S. P. C. A.) యొక్క సాంవత్సరిక జన సమావేశము.

ఈ సంవత్సరపు సాంవత్సరిక మహాజన సమావేశము చెన్నపట్టణము పచ్చయప్ప కలాశాలయందు మార్చినెల 6-వ తారీఖున జరిగినది. ఈ సమావేశమున హెచ్. ఇ. గవర్నర్ లార్డ్ విల్లింగ్డన్ వారు సభాధ్యక్షతను వహించిరి. అనేక పట్టభద్రులును, పెద్దమనుష్యులును, స్త్రీలును నీ సమావేశమునకు విజయము చేసియుండిరి. కడచిన సంవత్సరపు ఆదాయము తక్కువ. కర్చు ఎక్కువ. అనఁగా కడచిన సంవత్సరమున రూ. 1,581-14-4 రాబడికంటె అధికముగా వ్యయముచేయఁబడినది. ఈ మొత్తము మూలధనమునుండి తీయవలసివచ్చినది. ఈ సంఘపు మూలధన మిప్పటికంటె పలురెట్లు వృద్ధిపొందినఁగాని దాని వడ్డిచే నీ సంఘమును నిర్వహించుటకు చాలియుండదు. ఈ యభిప్రాయముగల రిపోర్టు చదువఁబడినది. న్యాయాధిపతులగు మిస్టర్ సి. జి. స్పెన్సర్

దొరగారు ఈ సంవత్సరమున నీ సంఘపు కమిటీవారు చేసిన సంఘాభివృద్ధినిగుఱించి శ్లాఘించిరి. మృగప్రదర్శనము, మృగవారము వీనిని బాగుగా జరిపిరనియు చెప్పిరి. మఱియు నావులు మిగుల పరిశుద్ధములైన మృగములనియు, వానిని ప్రజలు నిష్కరుణులై పలుబాములకు లోఁబరుచుచున్నారనియు, ఎద్దులను మోయరాని బరువు మోయించి కష్టపెట్టుచున్నారనియు, గొల్లవాండ్రు దూడలకు కొంచెమైనను పాలువిడువకపోవుటచే నవి యాఁకలిచే మలమల మాడి చచ్చుటనుజూడ మనస్సు పరితపించుచున్నదనియు, తమ గొల్లవాడట్లు గోవును క్రూరముగా బాధించినందున వానిని వాని యుద్యోగమునుండి తఱిమివేసితిమనియు చెప్పి ముగించిరి.

మిస్సస్ హెచ్. జె. కణ్ణర్ ప్రాణులను ప్రేమతో పెంచవలసిన విధమును బాలురకు చిన్నతనమునందే బోధింపవలయుననియు, నట్లు బోధించిన జంతువులను ప్రేమతో పోషించవలయునను జ్ఞానము శీఘ్రకాలములోనే వృద్ధిపొంది వారియందు సఫలమగుననియు చెప్పిరి. మఱియు నించుకయేని కనికరములేక జంతువులను ఘోరముగా బాధించువారిని మాజస్ట్రేటులు నిర్దయులై దండించవలయుననియు వేడుకొనిరి.

మిస్టర్ సి. గోపాలమేనన్‌గారు "ఎస్. పి. సి. ఎ. యును, పింజరాపోలును బాగుగా పనిచేయుచున్నవి. ఈ సంఘపువారు ప్రాణులను క్రూరదృష్టితోఁ జూచువారి క్రౌర్యము నాపుటకుఁ దగిన ప్రయత్నములను జేయుచున్నారు. ఈలాటి పనులకు ద్రవ్యసహాయము మిగుల కావలసియున్నది. కాఁబట్టి ప్రభువులిట్టి లోకోపకార కృత్యమునకు ధనసహాయముచేసి తోడ్పడుదురని నమ్ముచున్నాడను" అని తమ యుపన్యాసమును ముగించిరి.

ఖాన్‌బహదూర్ ఉస్మాన్ సాహెబుగారు "చెన్నపురి కార్పొరేషన్ ఈ సంఘమునకు ద్రవ్యసహాయము చేయవలయుననియు, కార్పొరేషనుకీ సంఘపువారు మనవిచేసికొనవలయుననియు, అట్లు చేసిన నిచట విజయము చేసియుండు కార్పొరేషన్ కమిషనర్ మిస్టర్ బోగుగారు ఆ విషయమును అభిమానముతో గమనింతుర"నియు చెప్పిరి.

మిస్టర్ ఏ. సి. పార్థసారథినాయుడుగారు మనకు పాలులొసగువాని నొసఁగి పలు విధముల నుపకరించు గోవులను జంపఁగూడదనియు, అట్లు చేయువారిని శిక్షకు లోఁబరుపవలయుననియు, దానికై యొక చట్టము నేర్పఱుపవలయుననియుఁ జెప్పిరి. తోడనే యందఱును నేకమనస్కులై రిపోర్టు నంగీకరించిరి.

వెనుక కోడి, యడవిపక్షులు వీని నమ్మువారు వానిని పెనుబాధకు లోఁబఱుచుచున్నారు. అట్టి దుష్కృత్యము నాపుటకై యొక కమిటి నియమింపఁబడవలయుననియు, సర్వ పాఠశాలల బాలురకును ప్రాణులయందు దయగలిగి యుండవలయుననుటను బోధించుటకై, ప్రేమబోధక సంఘములు (Leagues of Mercy) స్థాపింపఁబడవలయుననియు, డీకనెస్ సి. ట్యూక్‌యను మహాత్మురాలుపన్యసించిరి.

దివాన్‌బహదూర్, ఎల్. ఏ. గోవింద రాఘవయ్యగారు పైచెప్పిన విషయముల నామోదించి ప్రభువర్యులందఱు పై సంఘమునకు చేతనైనంతవరకు ధనసహాయము చేయుటకు పూనుకొందురని నమ్ముచున్నాననిరి. ఈ సంవత్సరమున నిర్వాహకకమిటి నియమింపఁబడిన వెనుక వ్యాసము వ్రాయువారికి బహుమతు లీయఁబడినవి.



హెచ్. ఇ. గవర్నర్‌గారు చెల్లిన రెండు సంవత్సరముల రిపోర్టులను తాము చదువుటవలన నీ సంఘ మెక్కుడు పూనికతో శ్లాఘనీయకార్యముల నొనర్చుటనుగుఱించియు, అట్టి కార్యముల ఫలములంతటను వ్యాపించుటనుగుఱించియు నమితానందభరితులమైతిమనిరి. మఱియు తమకు జీవకారుణ్య మధికమనియు, తమ జన్మభూమియైన యాంగ్లదేశమందు తాము ప్రాణులయందు దయగలిగి యుండినట్లును చెప్పిరి. మఱియు ప్రతి మనుష్యులును జీవులయందు దయగలవారే. అయినను వారి యజాగ్రత్తయును, బీదఱికమును, వారిని ప్రాణులయందు నిర్దయులై యుండునట్లు చేయుటకు కారణములనియు, మిస్సస్ కణ్ణర్ అను నామెయును, డీకనెస్ సి. ట్యూక్ అను నామెయును జెప్పిన విషయముల నొక్కొక్కటిని తామామోదించుచున్నామనియును, ప్రాణిదయ యనుదానిని బోధించి బాలుర మనస్సులందు దానిని నెలకొనునట్లు చేయుటకు ప్రతి పాఠశాలయందు నొక సంఘము నేర్పఱచి, జీవకారుణ్య మభివృద్ధియగునట్లు చేయవలయుననియు, నది యత్యావశ్యకమనియు నొక్కి వక్కాణించిరి.

ఘనవంతులగు మిస్టర్ జస్టిస్ ఆడ్జర్స్‌గారు, సూపరిన్‌టెన్‌డెన్‌టు మిస్టర్ రంగస్వామి అయ్యంగార్‌గారు చేయు విశ్వాసనీయోపన్యాసములు శ్లాఘనీయములేయనియు, నీ సంఘమునకు విలువగల యొక మేజిఱులాంటిగను బండ్లలోని బరువులను తూనికవేయుటకొక యంత్రమును నావశ్యకములనియు నుపన్యసించిరి. ఈ యంత్రసహాయముచేత క్రూరజనులు ప్రాణులయందుఁజూపు క్రౌర్యములను, అవి మోయలేనంతబరువును వానిచే మోపించుటయును, మాజిస్ట్రేటులకు ప్రత్యక్షముగా తూనికవేసి చూపవచ్చుననియు, గడచిన పదునాలుగు సంవత్సరములకాలముగా, మిస్టర్ తిరునారాయణాచార్లుగారు తమ గౌరవకార్యదర్శి యుద్యోగమును, మిగుల చాతుర్యముతోను, శ్రద్ధతోను నహించినందులకై మిగుల సంతోషించుచున్నామనియు చెప్పి, సభానాథునకు వందనముల నర్పించెను. కరఘోషముతో సభ వీడెను.

## తిరిచినాపల్లిలోని యొక క్రొత్త పశువులశాల.

త్రిచినాపల్లిలోని చెన్నపురి, ఎస్. పి. సి. ఎ. యొక్క శాఖాసంఘపువారు, జనవరి నెల 14-వ తారీఖున, ఆ యూరి కలెక్టర్, మిస్టర్ పి. మెక్కుయిర్ అనువారిని సభాధ్యక్షతను వహించి యొక పశువులశాలను తెఱవవలయునని ప్రార్థించుకొనిరి. ఈ పశువుల శాల చెన్నపురిలోని కృష్ణవినోదసభ సొంతవారైన మిస్టర్ కన్నయ్యగారిచే తొమ్మిదివందల రూప్యములు కర్చుపెట్టి, మెయిన్‌గార్డ్ గేట్టుకు సమీపమున కట్టఁబడియున్నది. ఇట్టి మహోత్కృష్టమైన ధర్మకార్యము చూచువారిని, వినువారిని సహిత మానందపరవశులుగఁ జేయుచున్నది. ఇట్లే ప్రతి ముఖ్యపట్టణమందును పశువులశాల నిర్మింపఁబడిన మహాజనానందకరమై యుండును. మిస్టర్ రామస్వామి అయ్యగారు, ఎస్. పి. సి. ఎ. స్థాపించినకాలముమొదలింతవఱకును, దానిచేఁ గలుగు ప్రాణి హింసా నివారణము, జీవదయలోనగు, పరమపావన చరిత్రముల నుపన్యసించిన పిదప మిస్టర్ కలెక్టర్‌గారు పశువుల శాలను దెఱచి పై పశువులశాలను, పై పట్ట

ణాఫు మునిసిపల్ చేర్మన్, మిస్టర్ ఎఫ్. జి. నటేశయ్యగారి వశమొప్పగించవలయునని ప్రార్థించుకొనిరి. మిస్టర్ కలెక్టర్‌గారు పై ప్రార్థన మంగీకరించి, మిస్టర్ కన్నయ్యనాయుని యుదారగుణముల నీలాగున శ్లాఘించిరి. మిస్టర్ కన్నయ్యనాయుడుగారీ యూరి వారుగారు. కావున వారి కీయూరిసంబంధమైన బాధ్యత యేమియునులేదు. అయినను, వారు ఆవులు, ఎడ్లు, గుఱ్ఱము లోనగు జంతువులు నిలువ నీడలేక, రేయింబవళ్లెండవానలయందు పడు పాట్లను జూచి, వానిపై కనికరించి యీలాటి పశువుల శాలను కట్టించిరి. ఇది మిగుల శ్లాఘనీయమైన ధర్మము. జట్కా-బండ్లు, ఎద్దులబండ్లు లోనగువానిని తోలువారు ఆ జంతువులయందు దయగలిగియుండవలయును. వానికి కాలమెఱిగి మేతపెట్టవలయును. వానిని కొట్టరాదు, వానిచే మోయరాని బరువును మోయించరాదు, వానియందు ప్రేమకలిగి యుండవలయును. ఈ పద్ధతిని నవలంబించిన శీఘ్రకాలములోనే ప్రజలకును, పశువులకును క్షేమము కలుగును. ఇట్లుపన్యసించి కడపట నేనీ జంతుశాలను మునిసిపల్ చేర్మన్, మిస్టర్ నటేశయ్యగారియొద్ద నొప్పగించుచున్నాను. వారు దీనిని కాపాడి మంచిస్థితికి తేవలయునని ప్రార్థించుచున్నానని తమ యుపన్యాసమును ముగించిరి. మిస్టర్ నటేశయ్యగారు ఈ పశువుల శాలను తమవశ మొప్పగించుకొని మిస్టర్ కలెక్టటర్‌గా రాంగ్లమున చెప్పిన యుపన్యాసమును, తాను ద్రావిడభాషయం దుపన్యసించెను. మఱియు నీ పశువులశాలను తెఱచిన యీ దినము ప్రజలందఱును పశువులను పూజచేయుదినము. దీనిని జనులు పశువుల సంక్రాంతిదినమనియు, పశువులపొంగలి దినమనియు చెప్పుదురు. కావున మనము మొదలిడిన పశుసంరక్షణోపాయమున కీదినము మిగుల శుభసూచకముగా నున్నదని చెప్పి తాము ఉపన్యాసమును ముగించిరి. సభ్యులందఱు సభాధ్యక్షునకు వందనము లర్పించి సమావేశమును వీడికొనిరి.

197958.

KZ

N24.2.2.2

PRINTED BY GEORGE KENNETH AT THE DIOCESAN PRESS, POST 455, MADRAS.—A. 4984.

# KINDNESS

BY ALDEN R. BENSON

Kindness is the one great act
  That answers every call,
That brings response, as nothing else,
  And yet it's free to all.
It gives more cheer than all the wealth;
  When we have met with grief,
Where gold or silver cannot heal
  Kind words may bring relief.

I know that kindness *does* appeal
  To every living thing,
I've seen it work in flocks of birds;
  That splash and play and sing
Around a pool of water, when
  Crumbs were placed their way;
When they found it safe for them,
  They came there every day.

I've seen it in the farm flocks,
  Who flew from perch to arm
And fed upon the grain I held,
  Because they feared no harm.
I've seen it in the lowly swine
  That nosed about my feet,
While I shelled the golden grain
  And bade them come to eat.

If, at all, we are humane,
  This may be one test,
We feed and bed our livestock *first*,
  Before we take *our* rest.
The faithful beast that toils for us,
  And helps to earn our bread,
Cold and heartless are the ones
  Who let them go unfed.

I sing this song, because I know,
  The world so sadly needs;
The help that you and I may give
  By kindly words and deeds.
So let us one and all resolve
  From now and on this day,
To spread the gospel of kind deeds
  To *all* who come our way.